A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

APTEL 2023/16425

సంచిక :01 సంపుటి : 125 గురువారం నవంబర్ 23- 2023 పేజీలు 4. వేల :4 /

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

# రైతులకు కేంద్రం శుభవార్త

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 22:

ప్రస్తుతం కేంద్రంలో బీ జే పీ ప్రభుత్వం అధికారంలో ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే బిజెపి ప్రభుత్వం రైతులకు భారీ శుభవార్తను అందించింది. పిఎం కిసాన్ యోజన పథకంలో భాగంగా రైతులకు అందించే సహాయాన్ని రెట్టింపు చేస్తున్నట్లు తాజాగా ప్రధానమంత్రి మోడీ ప్రకటించారు.రాజస్థాన్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ సీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పెంపుపై హామీ ఇవ్వడం జరిగింది. దీంతో పిఎం కిసాన్ యోజన కింద సంవత్సరానికి రూ .6000 మాత్రమే పొందుతున్న రైతులు ఇకపై 12 వేల రూపాయలను పొందుతారు. ఇది రాజస్థాన్లోని రైతులకే కాదు దేశంలోని రైతులందరికీ కూడా శుభవార్త అని చెప్పవచ్చు.

ఇకపోతే రాజస్థాన్లోని హనుమాన్ గడ్ లో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న మోడీ ప్రసంగిస్తూ రైతులను మోసం చేసిన వారిని విడిచిపట్టబోము అని రైతుల నుండి ఎం ఎస్ పి పై పంటలను కొనుగోలు చేయాలని రాజస్థాన్బిజెపి నిర్ణయించిందని తెలిపారు. అంతేకాదు తమ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ప్రతి ఏటా బోనస్ కూడా ప్రకటిస్తామని ప్రధాని మోడీ వెల్లడించడం గమనార్హం. ఇక వీటితోపాటు ఇంధన ధరలు తగ్గిస్తామని కూడా ఆయన ఇంకొక హామీ ఇచ్చారు. మొత్తానికి అయితే ఎన్నికల ముందు ప్రధాని మోదీ రైతులకు శుభవార్త అందిస్తున్నారని చెప్పవచ్చు. ఇకపోతే వాస్తవానికి ప్రధాని మోదీ రైతులకు పెట్టుబడి సహాయంగా 6000 రూపాయలను ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రూ. 2000 చొప్పున 3 విడతల్లో 6000 రూపాయలను అందజేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇప్పుడు 6000 రూపాయల సహాయాన్ని కాస్త 12 వేల రూపాయలకు పెంపొందిస్తూ నిర్ణయం తీసుకోవడం నిజంగా అద్భుతమైన ఆఫర్ అని చెప్పవచ్చు. ఎన్నికలకు ముందు ప్రధాని మోదీ తీసుకున్న ఈ నిర్ణయం రైతులకు ఆనందాన్ని కలిగిస్తుంది. మరి వచ్చే ఎన్నికలలో బిజెపి అధికారాన్ని మళ్లీ పొందుతుందా లేదా అన్నది చూడాలి.



# మెడికోల దాడులు చూశాక ఏపీ పరిస్థితులపై భయమేస్తోంది.

-లోకేశ్



ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 22: ప్రజల ఆరోగ్యాలు కాపాడే భావి డాక్టర్లు గంజాయికి బానిసలై ఉన్మాదులుగా మారి కొట్టుకుని ఆస్పత్రిలో పేషెంట్లు అయ్యారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.మెడికల్ కాలేజీలు డ్రగ్స్ అడ్డాలుగా మారాయని ఆరోపించారు. మత్తుకు బానిసైన కొంతమంది మెడికోల హింసాప్రవర్తన చూశాక రాష్ట్రంలో పరిస్థితిపై భయమేస్తోందన్నారు. స్కూల్లో విద్యార్థులు గంజాయికి బానిసలు కావడం యువగళం పాదయాత్రలో చూశానని చెప్పారు. ఈ క్రమంలో యువత భవిత నాశనం అవుతుందనే ఆందోళనతో ఏపీలో డ్రగ్స్ దందాలను కట్టడి చేయాలని గతంలో ప్రధానికి లేఖ రాసినట్లు తెలిపారు.అయినా ఏపీలో గంజాయి తీవ్రత తగ్గలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రగ్స్ వద్దని చెప్పాల్సిన కొంతమంది వైద్య విద్యార్థులే డ్రగ్స్‌కు బానిసలయ్యారంటే.. ఇది చాలా ఘోరమైన పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపా పాలకులు పట్టించుకోరని, ఇక ప్రజలే డ్రగ్స్ మహమ్మారిపై యుద్ధం చేయాలని సూచించారు. ప్రజలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. పిల్లలు మత్తుకి బానిసలు కాకుండా కాపాడుకుందామని నారా లోకేశ్ పిలుపునిచ్చారు.

# ఏపీలో బిజెపి వర్సెస్ వైసీపీ..

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 22

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై వరుసగా తీవ్ర ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తున్నారు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు పురంధేశ్వరి.అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి జగన్ సర్కార్ టార్గెట్‌గా ముందుకెళ్తున్నారు. రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు తీసుకున్న రోజే వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, నిర్ణయాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇక అప్పటి నుంచి వరుసగా ఒక్కొక్క ఇష్యూతో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతూ.. రాజకీయంగా ఇరకాటంలో పెడుతోంది.

# జగన్ బెయిలును రద్దు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్.




ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 22: అక్రమాస్తుల కేసులో ఏపీ ముఖ్యమంత్రి జగన్‌కు షాక్ తగిలింది. వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసులో బెయిల్ పై ఉన్న సంగతి తెలిసిందే.వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన నేపథ్యంలో కేసు విచారణకు హాజరుకావడం లేదని ఫలితంగా సీబీఐ దర్యాప్తు ఆలస్యం అవుతోందంటూ వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామ కృష్ణంరాజు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అక్రమాస్తుల కేసు విచారణను త్వరగా పూర్తి చేసేలా సీబీఐని, సీబీఐ కోర్టును ఆదేశించాలని ఎంపీ రఘురామ కృష్ణంరాజు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసులో పదేళ్లుగా బెయిల్ పై బయట ఉన్నారని పిటిషన్‌లో తెలిపారు. అయితే ఈ పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు అంగీకారం తెలిపింది. సీబీఐ, జగన్‌తో పాటు ప్రతివాదులు అందరికీ ఇప్పటికే సుప్రీంకోర్టు నోటీసులు పంపింది. మరోవైపు ఎంపీ రఘురామ కృష్ణంరాజు దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ పంకజ్ మిట్టల్‌తో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ జరపనుంది.

# చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని సుప్రీమ్‌లో పిటిషన్ వేసిన ఏపీ సి ఐ డి.

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 22

స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఏపీ హైకోర్టు టీడీపీ అధినేత చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే.అయితే.. హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టుకు వెళ్లాలని ఏపీ సీఐడీ నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే ఏపీ సీఐడీ లీగల్ టీమ్ ఢిల్లీకి చేరుకుంది. ఏపీ అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డితో పాటు లీగల్ టీం సభ్యులు ఢిల్లీకి వెళ్లారు. ఈ మేరకు మంగళవారం చంద్రబాబు రెగ్యులర్ బెయిల్ మంజూరు నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు.

చంద్రబాబుకు బెయిల్ మంజూరు విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాల పరిధిని హైకోర్టు అతిక్రమించిందని సీఐడీ వర్గాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. కేసు మెరిట్‌లలోకి వెళ్లకూడదని పేర్కొంటూనే.. మెరిట్‌లపై తీర్పును ప్రకటించి.. హైకోర్టు తన అధికార పరిధిని దాటిపోయినట్లు సీఐడీ అభిప్రాయపడుతోంది. తాము కోరిన సమాచారాన్ని ఇప్పటి వరకూ టీడీపీ ఇవ్వలేదని.. బెయిల్ సందర్భంగా లేవనెత్తిన అభ్యంతరాలపై కూడా పిటిషనర్ ఎలాంటి వాదనలు చేయలేదని సీఐడీ అసంతృప్తి వ్యక్తం చేస్తుంది. ఈ క్రమంలోనే తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంను ఆశ్రయించేందుకు సిద్ధమైంది సీఐడీ.అయితే.. హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టుకు వెళ్లాలని ఏపీ సీఐడీ నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే ఏపీ



సీఐడీ లీగల్ టీమ్ ఢిల్లీకి చేరుకుంది. ఏపీ అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డితో పాటు లీగల్ టీం సభ్యులు ఢిల్లీకి వెళ్లారు. ఈ మేరకు మంగళవారం చంద్రబాబు రెగ్యులర్ బెయిల్ మంజూరు నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు.

చంద్రబాబుకు బెయిల్ మంజూరు విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాల పరిధిని హైకోర్టు అతిక్రమించిందని సీఐడీ వర్గాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. కేసు మెరిట్‌లలోకి వెళ్లకూడదని పేర్కొంటూనే.. మెరిట్‌లపై తీర్పును ప్రకటించి.. హైకోర్టు తన అధికార పరిధిని దాటిపోయినట్లు సీఐడీ అభిప్రాయపడుతోంది. తాము కోరిన సమాచారాన్ని ఇప్పటి వరకూ టీడీపీ ఇవ్వలేదని.. బెయిల్ సందర్భంగా లేవనెత్తిన అభ్యంతరాలపై కూడా పిటిషనర్ ఎలాంటి వాదనలు చేయలేదని సీఐడీ అసంతృప్తి వ్యక్తం చేస్తుంది. ఈ క్రమంలోనే తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంను ఆశ్రయించేందుకు సిద్ధమైంది సీఐడీ.

# ఇక చంద్రబాబును జైలుకు పంపడం జగన్ వల్ల కాదా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 22: చంద్రబాబు ఇక జైలుకు వెళ్లకుండా చూసుకునేందుకు 17 ఏ ద్వారా ఎప్పటికీ అరెస్టు కాకుండా ఉండేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారు. అయితే అది కుదరలేదు. కానీ ఆయనకు స్కిల్ డెవలప్ మెంట్ కేసులో మాత్రం అనుకూలంగా తీర్పు వచ్చింది.ఆయనకు బెయిల్ రావడంతో ఇక ఆయన జైలుకు వెళ్లే అవకాశం లేదు. రాబోయే కాలంలో కూడా ఫైబర్ గ్రిడ్, ఇన్నర్ రింగ్ రోడ్డు కేసుల్లో కూడా వెళ్లకపోవచ్చు. ఆయనకు హెల్త్ విషయంలో ఇబ్బందులు ఉన్నాయనే కారణంతోనే బెయిల్ వచ్చింది కాబట్టి ఒకవేళ ఆయన్ని మళ్లీ విచారణకు పిలిచినా కూడా జస్ట్ హాజరయ్యే వచ్చేయాలి. సాధారణ ఖైదీలా విచారించి వెళ్లిపోమ్మంటారు. అంటే ఇక ముందు ఏ కేసు విషయంలో నైనా చంద్రబాబును విచారించే అవకాశం ఉంటుంది. కానీ ఆయన్ను జైలుకు పంపించే అవకాశం లేదనే చెప్పొచ్చు. అంటే కారణం ఆయన ఆరోగ్య సంబంధింత సమస్యలతో బాధపడుతున్నారు కాబట్టి హైకోర్టు ఆయనకు బెయిల్ ఇచ్చింది. ఇలాంటి సందర్భంలో మిగతా కేసుల్లో కూడా ఇలా విచారణ చేయొచ్చు. అధికారులు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వొచ్చు. కానీ చివరకు అరెస్టు చేయడం కుదరదు. అలాగే సుప్రీం కోర్టులో 17 ఏ కు సంబంధించిన విచారణ జరగనుంది. అంటే గవర్నర్ అనుమతి లేనిదే మాజీ ముఖ్యమంత్రిని అరెస్టు చేయరాదని వాదనలు టీడీపీ తరపున న్యాయవాదులు వినిపించనున్నారు. ఇలాంటి సమయంలో ఎలాంటి తీర్పు వస్తుందోనని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



వైసీపీ సర్కారు చంద్రబాబుకు బెయిల్ రావడం పట్ల ఎలా స్పందిస్తుందో చూడాలి. ఒక వేళ గవర్నర్ అనుమతి లేకుండా అరెస్టు చేయకూడదని అనుకూలంగా తీర్పు వస్తే మాత్రం వైసీపీకి భంగపాటే అని చెప్పొచ్చు. మొత్తం మీద చంద్రబాబును 52 రోజుల పాటు జైల్లో ఉంచేలా చేసిన జగన్ ధైర్యానికి చాలా మంది ప్రశంసిస్తున్నారు. కానీ రాబోయే రోజుల్లో మరిన్ని సవాళ్లను జగన్ ఎదుర్కొవాల్సి ఉంటుందని చెప్పడంలో సందేహం అక్కర్లేదు.

# నూతన టీటీడీ కళ్యాణమండప నిర్మాణానికి శంఖుస్థాపన నిర్వహించిన ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ

ఆంధ్రప్రదేశ్ నంద్యాల నవంబర్ 22:
నంద్యాల పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో 9 కోట్ల 60లక్షల రూపాయల అంచనాతో నిర్మించనున్న నూతన టీటీడీ కళ్యాణ మండపాన్ని బుధవారం నంద్యాల శాసనసభ్యులు శిల్పారవిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషలు శంఖుస్థాపన నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్పర్సన్ మాబన్నీసా లకు టీటీడీ వేదపండితులు శాస్త్రోక్తంగా స్వాగతం పలికారు. వేదమంత్రోచ్చరణలతో అత్యంత వైభవంగా శంఖుస్థాపన కార్యక్రమం, అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నంద్యాల పట్టణంలో గత 40 సంవత్సరాల క్రితం టీటీడీ కళ్యాణమండపంలో అనేక శుభకార్యాలకు, వివాహాలకు వేదికగా ఉండేదన్నారు. అయితే కాలక్రమేనా కళ్యాణ మండపం శిథిలావస్థకు చేరుకున్నదని, ఈ కళ్యాణ మండపానికి పూర్వవైభవం తీసుకురావాలన్న సంకల్పంతో నాటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈఓల సహాయ సహకారంతో 2022 నవంబర్ 30వ తేదిన టిటిడి వారు కళ్యాణమండప నిర్మాణానికి నిధులను మంజూరు చేశారన్నారు. ఈ సందర్భంగా నాటి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి, ప్రస్తుత చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈఓ ధర్మారెడ్డిలకు నంద్యాల నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే నంద్యాలలో కళ్యాణమండప



నిర్మాణానికి అత్యం విలువైన స్థలాన్ని దానం చేసిన ఎలుకూరి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. కళ్యాణమండపం 18నెలల్లో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను సూచించారు. ఈ కళ్యాణ మండపం అందరికి అందుబాటులో అన్ని హంగులతో, అధునాతన సౌకర్యాలతో సువిశాల ప్రాంగణంలో రూపుదిద్దుకుంటున్నదని, త్వరలో నంద్యాల పట్టణంలో దిబెస్ట్ కళ్యాణ మండపంగా నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. టిటిడి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవాణి ట్రస్ట్ నిధుల వినియోగాన్ని రాజకీయం చేయడం సరికాదన్నారు. టీటీడీ ద్వారా రాష్ట్రంలో శిథిలావస్థలో ఉన్న అనేక దేవాలయాలు, కళ్యాణముండపాలు పునర్వైభం సంతరించుకుంటున్నాయన్నారు. టీటీడీ చైర్మన్ కరుణా కర్రెడ్డి, మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిలపై రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ.. నంద్యాలలో టీటీడీ ఆధ్వర్యంలో దైవకార్యం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. టీటీడీ అధ్వర్యంలో నిర్మిస్తున్న కళ్యాణమండపంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో



ఉంటాయన్నారు. కళ్యాణమండప నిర్మాణానికి సహకరించిన స్థలాదాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళారెడ్డి, స్థల దాతల కుటుంబ సభ్యులు ఎలుకూరు సుగుణ కుమార్, కుమారస్వామి, సురేష్, సునీల్, ఫణికుమార్, నాగరాజు, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ సిద్ధం శివరాం, విజయశేఖర్రెడ్డి, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, 13వ వార్డు ఇంచార్జి కాల్వ నాగరాజు, వైఎస్సార్సీపీ నాయకులు కల్లూరు. రామలింగారెడ్డి, నెరవాటి సత్యనారాయణ, దేశంసుధాకర్ రెడ్డి, రాజారాం, ఆర్వీ సుబ్బారెడ్డి, టీటీడీ ఛీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, కాంట్రాక్టర్ ఎన్,జెఆర్, కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జులు నంద్యాల పట్టణంలోని దేవాదాయశాఖ ఆధ్వర్యంలోని వివిధ దేవస్థానాల చైర్మన్లు, ధర్మకర్త మండలి సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో ముస్లింలకు ఏం చేస్తాయో పార్టీలు చెప్పాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 22:
రానున్న ఎన్నికలలో ప్రధాన రాజకీయ పార్టీలు మైనార్టీలకు ఏం చేయాలనుకుంటున్నాయో స్పష్టంగా ప్రకటించాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి. ఎస్ ఎం డి యూనుస్ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాల లో ముస్లింలకు రెండు ప్రధాన పార్టీల ద్వారా ఒరిగినది ఏమీ లేదని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు గతంలో ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని చివరకు మంత్రి పదవిని సైతం ముస్లింలకు కేటాయించలేదని చివరి ఆరు నెలలకు మంత్రి పదవి ఇచ్చి ముస్లింలను పూర్తిగా నిరాశపరిచారని, అందువల్లనే ముస్లింలు గత ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ను గెలిపించారని కానీ, వైయస్సార్ కాంగ్రెస్ ముస్లింలకు ఎటువంటి ప్రత్యేక పథకాలు పెట్టకుండా కేవలం నవరత్నాల ద్వారానే లబ్ధి చేకూరేలా చేసి ముస్లిం సమాజం మొత్తానికి గొప్ప మేలు చేశామని చెప్పుకోవటం విచారకరమని ఆయన అన్నారు. ఈసారి ముస్లింలు చైతన్యవంతులయ్యారని జనాభా దామాషా ప్రకారం 15 ఎమ్మెల్యే స్థానాలు రెండు ఎంపీ స్థానాలు కేటాయించవలసి ఉండగా కేవలం నాలుగైదు స్థానాలు కేటాయించి మేము గొప్పగా స్థానాలు కేటాయించామని తెలుగుదేశం పార్టీ వైఎస్ఆర్సిపి చెప్పుకోవటం మానాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయబద్ధంగా రావలసిన స్థానాలు కేటాయించడంతోపాటు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అందవలసిన పథకాలను తిరిగి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు తెలుగుదేశం వైఎస్ఆర్ కాంగ్రెస్ ముస్లింలకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తాయో తమ మేనిఫెస్టోలో స్పష్టంగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ముస్లిం సమాజానికి కల్లబల్లి కబుర్లు చెప్పి మోసం చేయటం మాని వారి అభివృద్ధికి తగ్గట్లుగా ప్రణాళికలను రెండు పార్టీలు రూపొందించాలని ఆయన కోరారు ముస్లిం హక్కుల పోరాట సమితి నాయకులు త్వరలో రెండు పార్టీల నాయకులను కలిసి తమ డిమాండ్లను తెలియజేయునున్నట్లు యూనుస్ తెలిపారు. ఎవరైతే న్యాయం చేస్తారని నమ్మకం కలిగిద్దో వారికే తమ మద్దతు ఇస్తామని యూనుస్ తెలిపారు.

# ప్రతిపక్ష నాయకులు ఇళ్లలో ఉండి విమర్శించడం సరికాదు చూస్తే అభివృద్ధి అంటే ఏందో తెలుస్తుంది.-ఎమ్మెల్యే శిల్పారవి

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 22:
నంద్యాల ఓల్డ్ టౌన్ ప్రాంతం అభివృద్ధిపై వైఎస్ఆర్సిపి ప్రభుత్వం దృష్టి సారించి కోట్ల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైన్లు కల్వర్ట్ లను నిర్మించామని, ప్రతిపక్ష నాయకులు ఇళ్లలో ఉండి విమర్శించడం సరికాదని, ఓల్డ్ టౌన్ ప్రాంతానికి వచ్చి జరుగుతున్న అభివృద్ధిని చూసి, తెలుసుకొని విమర్శించాలని ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి తనదైన శైలిలో ఘాటుగా సమాధానం ఇచ్చారు. బుధవారం నంద్యాల పట్టణం ఓల్డ్ టౌన్ లోని 5వ వార్డులో 60 లక్షల వ్యయంతో సిసి రోడ్డుకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్ పర్సన్ మాబన్నీసా లతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో గత ఆరు నెలల కాలంలోనే రెండు కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నంద్యాల ఓల్డ్ టౌన్ ప్రాంతంలో అత్యధిక జనాభా నివసించే ప్రాంతమని, ఈ ప్రాంతం పై ప్రత్యేక దృష్టి సారించి గతంలో ఎన్నడూ లేనివిధంగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. గత ఆరు నెలల కాలంలోనే రెండు కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు డ్రైన్స్ , కల్వర్టుల నిర్మాణాలను చేపట్టామన్నారు. ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు రోడ్ల నిర్మాణాలను చేపడుతున్నామన్నారు.



టిడిపి నాయకులు ఇళ్లలో కూర్చుని అభివృద్ధి జరగడం లేదని విమర్శిస్తున్నారని, ఓల్డ్ టౌన్ ప్రాంతంలో చేపడుతున్న అభివృద్ధిని ప్రత్యక్షంగా చూడవచ్చని, అయినా కూడా వారికి తాము చేస్తున్న అభివృద్ధి కనబడలేదంటే అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. నంద్యాలలో అభివృద్ధి జరుగుతున్న మాట వాస్తవమని, ఈ విషయాన్ని ప్రజలు గ్రహిస్తున్నా ప్రతిపక్ష నాయకులు మాత్రం అసత్యపు ప్రచారాలు చేస్తూ తమపై విమర్శలు గుప్పిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. రానున్న రోజుల్లో నంద్యాల పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తాము కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంశావలి , వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు ఆరిఫ్ నాయక్ సమద్, సాదిక్, మాజీ కౌన్సిలర్ చాంద్ బి , మహానందిశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు



# పేరుకే జిల్లా ఆస్పత్రి సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజలు.

## సిపిఐ యంయల్ ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ ఆరోపణ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 22:
నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ పేరుకే జిల్లా ఆస్పత్రి సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని సిపిఐ యంయల్ ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ ఆరోపించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ కు రావాలంటేనే మెయిన్ గేటు వద్ద ఆటో డ్రైవర్లు ఆటోలను అడ్డం దిడ్డంగా పెట్టి అంబులెన్స్ మరియు పేషెంట్లకు ఇబ్బందులు గురిచేస్తున్నారని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా




చెవిటి వాడి ముందు శంఖం వూదిన చందంగా తయారైందని ఒపి దగ్గర నుండి సమస్యలు తిష్ట వేసుకుని కూర్చున్నాయని ఆయన అన్నారు యంఆర్ ఐ సిటీ స్కానింగ్ సెంటర్లు గురించి చెప్పాలంటే పేదప్రజల కు అందని ద్రాక్ష లా తయారైందన్నారు అత్యవసర విభాగంలో పట్టిపట్టనట్లు వ్యవహరించడం పేషెంట్ల పట్ల నిర్లక్ష్య వైఖరి వల్ల ఇబ్బందులు పడుతున్నారు పనిచేసే సిబ్బంది నుంచి పేషెంట్ల పట్ల దురుసుగా ప్రవర్తించారని పేషెంట్లను దూషించడం లాంటి సంఘటనలు జరుగుతున్నా వాటిపై పట్టించుకునే నాథుడే లేడన్నారు హాస్పిటల్ లో ముప్పై ఆరు మంది సెక్యూరిటీ గార్డ్స్ వున్న మూడు డ్యూటీ లుగా చేస్తున్న సమస్యలు మాత్రం తీరడం లేదన్నారు సెక్యూరిటీ గార్డ్స్ ను ఒకరిని నైనా గేటు ప్రాంగణంలో వుంచిన ఆటోల సమస్య నుండి పరిష్కారం వుందని ఆయన అన్నారు. హాస్పిటల్లో డ్యూటీలు చేస్తున్నామంటే చేస్తున్నాం అన్నట్లు అయిపోయిందని ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉంది ఇకనైనా జిల్లా కలెక్టర్ గారు ఇక్కడి అధికారులు సిబ్బంది నుంచి అందరిని సరైన పద్ధతిలో పని చేసేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ భూములను కొల్లగొడుతున్న బి కే సింగ్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 22:
కౌలూరు వద్ద ప్రభుత్వ భూములను కబ్జా చేసి వెంచర్లు వేసిన భూములను అధికారులు స్వాధీనం చేసుకోకపోతే ఎర్రజెండాలు పాతి పేదలకు పంచుతాం. సిపిఐ నంద్యాల జిల్లా పాణ్యం నియోజవర్గంలోని కవులూరు లో ప్రభుత్వ కాల్వ పోరంబోకు భూములను వందల ఎకరాలను భూకబ్జాలు చేసి ప్రభుత్వ




అనుమతి లేకుండా తిరుమల గ్రీన్ సొసైటీ పేరుతో వెంచర్లుగా వేసి అమ్ముతున్న అగ్రసేని ఎస్టేట్ యాజమాని బి కే సింగ్ పై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆ క్రిమించిన ప్రభుత్వ భూములను అధికారులు స్వాధీనం చేసుకోవాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఎర్ర జెండాలు పాతి పేద ప్రజల పంచుతామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ లు ప్రభుత్వ అధికారులు హెచ్చరించారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రంలో ప్రజల భవిష్యతుకు గ్యారెంటీ.

## -మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 22:
తెదేపా పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రంలో ప్రజలందరికీ భవిష్యతుకు గ్యారెంటీ అని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు.బుధవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఇంటింటికి తిరిగి ప్రజలకు టిడిపి మినిమేనిఫెస్టో గురించి ప్రచారం



నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అధికారం లోకి రాగానే 18 ఏళ్లు నిండిన ప్రతి సోదరికి ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500, తల్లికి వందనం పథకం కింద చదువుకునే పిల్లలందరికీ రూ.15 వేలు అందించనున్నారని తెలిపారు. అలాగే మహిళలకు దీపం పథకం కింద ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు ప్రతి ఏడాది రూ.20 వేలు, నిరుద్యోగ యువతకు భృతి రూ.3 వేలు అందించనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, మండల అధ్యక్షుడు ఉల్లి మధు, ఆర్ఎస్ గాజులపల్లె సర్పంచ్ అస్లాం భాష, గాజులపల్లె మహేశ్వర్ రెడ్డి,శశికళ కొండా రెడ్డి, జనార్ధన్ రెడ్డి,మౌళిశ్వర రెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ పోచ చొరవతో నంద్యాల మీదుగా శబరిమలైకు ఎక్స్ప్రెస్ రైళ్లు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 22:
పోచా బ్రహ్మానంద రెడ్డి నంద్యాల చోరవతో అయ్యప్ప స్వామి భక్తుల కోసం విజయవాడ నుండి కొట్టాయం వరకు నంద్యాల మీదుగా 6 ప్రత్యేక శబమరిమలై ఎక్స్ప్రెస్ రైళ్లు నడవనున్నాయి.
పోచా బ్రహ్మానంద రెడ్డి, నంద్యాల పార్లమెంటు సభ్య లు పాత్రికేయులతో మాట్లాడుతు శబరిమలైకి వెళ్లాలనుకునే అయ్యప్ప స్వామి భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ఆయన తన పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ప్రయత్నిస్తున్నను అని చెప్పారు. గతేడాది కూడా ఆయన అభ్యర్థన మేరకు అయ్యప్ప స్వామి భక్తుల కోసం 4 రైళ్లను శబరిమలైకి నడిపారు.



ఈ రైలును జిల్లలోని భక్తులందరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు.ఇందుకు కృషి చేసిన నంద్యాల రైల్వే సభ్యుడు ఎన్ ఎం డీ జుబైర్ బాషాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
నంద్యాల పార్లమెంట్ సభ్యులు శ్రీ పోచ బ్రహ్మానాదరెడ్డి గారి విన్నపంతో శబరిమలై వెళ్ళు అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం, నంద్యాల రైల్వేస్టేషన్ మీదుగా, విజయవాడ-కొట్టాయం-విజయవాడ మధ్య ప్రత్యేక రైళ్ళను దక్షిణ మధ్య రైల్వే నడపనున్నది.రైలు నంబర్ 07139 విజయవాడ-కొట్టాయం ప్రత్యేక రైలు, డిసెంబర్ 15, డిసెంబర్ 22, జనవరి 5 తేదీలలో (శుక్రవారం), విజయవాడ నుండి సాయంత్రం 04:25 గంటలకు బయలుదేరి, నంద్యాల రైల్వే స్టేషన్ కు వస్తాయి.

# ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. -ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 22:
నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు మండలం యాల్లూరు గ్రామ పంచాయతీలోని బీవి నగర్ శ్రీనివాసపురంలో వైఎస్ఆర్సిపి నాయకులు బెక్కెం నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 177 వ రోజు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రవ ంంలో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు గ్రామాలలో ఉన్న లబ్ధిదారులకు గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ సచివాలయ వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో మా సమస్యలను మా గ్రామంలోని పరిష్కరించుకోవడానికి అవకాశం కల్పించిన జగనన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ యాలూరు గ్రామపంచాయతీలోని బీవీ నగర్ శ్రీనివాసపురం గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ముఖ్యంగా గ్రామాలలో వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన సచివాలయ వ్యవస్థ వాలంటరీ వ్యవస్థ వల్ల ప్రజలు వారి సమస్యలను అక్కడే పరిష్కరించుకోవడానికి అవకాశం వచ్చింది అన్నారు. గతంలో ఏవైనా సమస్యలు వస్తే అన్ని పనులు మానుకొని మండల కేంద్రాల చుట్టూ తిరిగేవారని ఇప్పుడు అటువంటి సమస్యల కు తావు లేకుండా వాలంటరీ ఇంటి వద్దకు వచ్చి వారి సమస్యను సచివాలయంలో తెలిపి పరిష్కరించే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. తెలుగుదేశం నాయకులు అభివృద్ధి జరగలేదంటూ తప్పుడు ప్రచారాలు చేయడానికి మంచి చేద్దామన్న ఆలోచన లేదని వైయస్సార్ ప్రభుత్వం పైన ప్రజలకు మరింత నమ్మకం పెరిగిందని వచ్చే ఎన్నికలలో కూడా రాష్ట్రంలో మరియు నంద్యాలలో వైయస్సార్ జెండా ఎగరవేస్తామని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు శకుంతలమ్మ యాల్లూరు సొసైటీ ప్రెసిడెంట్ రామసుబ్బారెడ్డి, గోస్పాడు మండలం ఎంపీపీ ఆర్థర్ సైమన్,ప్రసాద్, నాగేష్, వేణు ,మురళి వెంకటేశులు, శ్రీనివాసరావు, కాల్ మీ వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో శేఖర్ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.



# ప్రమాదంలో గాయపడిన వీఆర్వోకు ఆర్థిక సహాయం.

## -మెరుగైన వైద్య చికిత్సలు అందించండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 22:
ఆళ్లగడ్డ మండలంలోని పేరాయపల్లె మెట్ట సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విఆర్ఓ ఆదిలక్ష్మి మెరుగైన వైద్యం కోసం రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ మరియు జిల్లా కలెక్టర్ గారు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బుధవారం ఉదయానంద్ ఆసుపత్రిలో గాయపడిన విఆర్ఓ ను పరామర్శించి కుటుంబ సభ్యులకు రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ తరపున 3 లక్షల రూపాయలు, జిల్లా కలెక్టర్ గారి తరపున 2 లక్షల రూపాయలు వెరసి మొత్తం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయ చెక్కును జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, ఇతర రెవెన్యూ సిబ్బంది అందజేశారు. గాయపడిన విఆర్ఓ కు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఆస్పత్రి సిబ్బందిని కలెక్టర్ సూచించారు. ఆళ్లగడ్డ 8వ సచివాలయంలో విఆర్వోగా పనిచేస్తున్న ఆది లక్ష్మి త్వరగా కోలుకోవాలని రెవిన్యూ సిబ్బంది ఆకాంక్షించారు. నంద్యాల ఆర్డిఓ శ్రీనివాసులు, కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉదయానంద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వీఆర్వోను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.

# వెనుకబడిన వర్గాలను రాజ్యాధికారం వైపు నడిపిన నేత సీఎం జగన్.



ఆంధ్ర ప్రగతి బనగానపల్లి నవంబర్ 22:
నంద్యాల జిల్లా బనగానపల్లెలో సామాజిక సాధికార యాత్ర జైత్రయాత్రలా సాగింది. మైనారిటీలతో సమావేశం, మీడియా సమావేశం అనంతరం..సభాస్థలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎంలు నారాయణస్వామి, అంజాద్‌బాషా, ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, జిల్లా పరిషత్ ఛైర్మన్ తదితరులు పాల్గొన్నారు.
మనమంతా జగనన్న కుటుంబానికి చెందినవారం. అలా చెప్పుకుంటుంటే ఎంత గర్వంగా ఉంటుందో!
జగనన్న సామాజిక సాధికారత అంటే...చంద్రబాబు నా కుల సామాజిక సాధికారత అని ఆలోచించే వ్యక్తి.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలు అభివృద్ధిలోకి వచ్చేందుకు రాజకీయ, సామాజిక, ఆర్థిక, విద్య,వైద్యం వంటి రంగాల్లో హద్దులు లేకుండా అవకాశాలు కల్పించారు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి.
విద్యారంగంలో ఆయన తెచ్చిన విప్లవాత్మకమార్పులు పేదల పిల్లలకు, అణగారిన కుటుంబాల పిల్లలకు ఎంతగా ఉపయోగపడుతున్నాయో అందరికీ తెలిసిన విషయమే. డబ్బున్న వాళ్ల పిల్లలకు తీసిపోని రీతిలో...ఈనాడు మన పిల్లలు చదువుతున్నారంటే ఎంతో గర్వించాల్సిన విషయం. అలాగే వైద్యరంగంలోనూ పేదలకు గణనీయమైన వైద్యసేవలు అందుతున్నాయి.
కుట్రలు, కుతంత్రాల రాజకీయం చేసే చంద్రబాబు నక్కలాంటివాడు అయితే...పేదల సంక్షేమం కోసం ఎందాకైనా అనే సింహంలాంటివాడు జగనన్న.
ఈరోజున ఒక్క బనగానపల్లె నియోజకవర్గంలోనే డీబీటీ ద్వారా నేరుగా 1,83,197 మంది బీసీ లబ్దిదారులకు రూ.409.30 కోట్లు అందాయి. 95,737 ఎస్సీ లబ్దిదారులకు రూ.306.44 కోట్లు, 14,956 మంది ఎస్టీ లబ్దిదారులకు 24.85 కోట్లు అందాయి.
ఏ ఒక్కరూ పేదలుగా మిగిలిపోకూడదన్న లక్ష్యంతో సంక్షేమఫలాలు నేరుగా, పారదర్శకంగా ఇంటింటికి చేర్చిన ది గ్రేట్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.
పచ్చమీడియా సంస్థలకు చెందిన యజమానులు నాలుగుపడగల నాగుపాములా జగనన్నపై విషం చిమ్ముతున్నారు. ఆ నాలుగు పడగల పాముకు చంద్రబాబు సీఎం కావాలన్నదే లక్ష్యం. అది పగటికలగానే మిగిలిపోయేలా చేద్దాం.
ఈరోజు బనగానపల్లె జనసంద్రమైంది. నియోజకవర్గ ప్రజలందరూ ఇక్కడే ఉన్నట్టుంది. జగనన్న సైనికులమైన బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలమైన మేము జగనన్న కటౌట్ పెట్టుకుని వచ్చాం. ఆ మాత్రానికే ఇంతమంది వచ్చారంటే...ఇక జగనన్న వస్తే ఎలా ఉంటుందో ఊహించడానికి కూడా కాదు.
దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లవుతోంది. సామాజిక సాధికారత నినాదంగానే ఉండిపోయింది. అన్ని రాష్ట్రాల్లో ఎందరో ముఖ్యమంత్రులు వచ్చారు. పోయారు. కానీ ఎవరూ అణగారిన వర్గాల గురించి ఆలోచించలేదు.
ఈరోజు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక సాధికారతను ఒక విధానంగా మార్చేశారు. వెనుకబడిన వర్గాలను వెన్నుతట్టి, చెయ్యిపట్టి నడిపిస్తున్న ముఖ్యమంత్రి జగనన్న. ఐదుగురు ఉప ముఖ్యమంత్రుల్లో నలుగురు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలున్నారంటే ..అది జగనన్నే చలవే.
వెనుకబడిన కులాలను ఏ ప్రభుత్వాలు కూడా ఆదుకున్న సందర్భం లేదు. ఇక బాబుగారి గురించి చెప్పాల్సిన పనిలేదు. 14ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబుగారు ఏనాడు బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీల గురించి ఆలోచించలేదు.

# స్టాంప్ రైటర్లు చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలిపిన బాబుల్లా.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 22:
స్టాంపు రైటర్ లు స్టాంపు వెండర్ లు చేస్తున్న నిరాహార దీక్షలకు అవాజ్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ఏ బాబుల్లా సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా బాబులా మాట్లాడుతూ స్టాంపు రైటర్లు స్టాంపు వెండర్ ల పెన్ డౌన్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రైమ్ 2.0 రద్దుచేసి ట్రైన్ 1.0 కొనసాగించాలి.స్టాంప్ రైటర్, స్టాంపు వెండర్ ల వ్యవస్థను కొనసాగించాలి దస్తావేజు లేఖరి రాసిన దస్తావేజు కూడా గుర్తింపు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రైమ్ 2.0 వలన స్టాంపు రైటర్ మరియు స్టాంపు వెండర్ లా కుటుంబాలు రాష్ట్ర మొత్తంలో లక్ష కుటుంబాలు పరోక్షంగా రోడ్డున పడే అవకాశం ఉందని కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం గమనించి పాత విధానాన్ని అమలు చేయాలని అవాజ్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాబుల్లా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్టాంపు రైటర్ లు మరియు స్టాంపు వెండర్ పాత విధానాన్ని అమలు చేసేంతవరకు వారితో పాటు కలిసి పోరాడుతామని తెలిపారు.

# జర్నలిస్టులకు గుడ్‌న్యూస్..

## –ఇళ్ల స్థలాల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం..!



ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 22:
సీఎం జగన్ సర్కార్ గుడ్ న్యూస్ వినిపించింది. రాష్ట్రంలో ఉన్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు.. ఈ నెల 23 నుంచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించనున్నట్టు అధికారులు ప్రకటించారు. ఈ అవకాశం 45 రోజుల పాటు కల్పించింది ప్రభుత్వం. ఈ సదవకాశాన్ని జర్నలిస్టులు వినియోగించుకోవాలని సూచించింది.
జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ నవంబర్ 23 నుంచి ప్రారంభం కానుందని జగన్ సర్కార్ ప్రకటించింది. రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ అక్రిడిటేషన్ కలిగిన అర్హులైన జర్నలిస్టులకు హౌసింగ్ స్కీమ్ క్రింద ఇంటి స్థలాలను అందించేందుకు ప్రభుత్వం జీవో నెంబర్ 535 ద్వారా వీలు కల్పించిన విషయం తెలిసిందే. అయితే.. ఈ జీవో కింద.. అర్హులైన జర్నలిస్టులు ఇళ్ల స్థలాల మంజూరు కోసం తమ వివరాలను %ట్ట్రజూ://అజూతీ.ఖజూ.స్త్రశీజ.అఅ%/ వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.నవంబర్ 23వ తేదీ నుండి ఈ వెబ్‌సైట్ అందుబాటులో ఉంటుందని.. 45 రోజుల్లోగా (2024 జనవరి 6వ తేదీ) పైన తెలియజేసిన వెబ్‌సైట్‌లో జర్నలిస్టులు సంబంధిత వివరాలతో ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తును సమర్పించాలని అధికారులు తెలిపారు. అక్రిడిటేటెడ్ జర్నలిస్టులకు కేటాయిస్తున్న ఇళ్ల స్థలం విలువలో 60 శాతం ప్రభుత్వం, 40 శాతం జర్నలిస్టులు చెల్లించాలని ఆయన తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత జర్నలిస్ట్ అక్రిడిటేషన్ వివరాలను, జర్నలిస్ట్‌గా వారి వృత్తి అనుభవాన్ని ప్రాథమికంగా పరిశీలించి, అర్హులైన జర్నలిస్టుల జాబితాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లకు అందజేయనున్నారు. జిల్లా కమిటీలు నిబంధనల మేరకు జర్నలిస్టుల అర్హతను పరిశీలించి ఇళ్ల స్థలాలను కేటాయించడానికి సరైన స్థలాలను జిల్లా పరిధిలోనే గుర్తించనున్నారు.
ఇప్పటికే తాము సరైన స్థలాలను గుర్తించే విధంగా జిల్లా స్థాయి కమిటీలను వారం రోజుల్లోగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు లేఖలు రాశామని సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. అర్హులైన అక్రిడిటేటెడ్ జర్నలిస్టులందరూ నిర్ణీత సమయంలో ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తులను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం జర్నలిస్టుల సేవలను గుర్తించి ఇస్తున్న ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని విజయ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఏపీలో బిజెపి వర్సెస్ వైసీపీ..!

ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న వైఎస్ జగన్ సర్కార్ పరిమితికి మించి అప్పులు చేస్తుందంటూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చే పలు పథకాలకు సంబంధించిన నిధులను పక్కదారి పట్టిస్తున్నారని ఆందోళనకు దిగారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు ఖర్చు పెట్టిందంటూ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు సైతం ఫిర్యాదు చేశారు. సర్పంచ్‌లకు మద్దతుగా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు కూడా నిర్వహించారు.
ఇలా ఒక్కొక్కటిగా కార్యక్రమాలు చేసుకుంటూ వస్తున్న పురంధేశ్వరి ఇటీవల కాలంలో మరింత స్పీడ్ పెంచారు. మద్యం అమ్మకాలు, ఇసుకలో భారీ అక్రమాలు జరుగుతున్నాయంటూ పదేపదే ఆరోపణలు చేస్తున్నారు. కల్తీ మద్యం అమ్మకాలు చేస్తూ ప్రజల ఆరోగ్యం పాడు చేస్తున్నారంటూ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. స్వయంగా మద్యం బాటిళ్లు పగులగొట్టి పశ్చిమగోదావరి జిల్లాలో నిరసన తెలిపారామె.
ఇక, ఇసుక అమ్మకాల్లో భారీగా అక్రమాలు జరుగుతున్నాయంటూ తూర్పుగోదావరి జిల్లాలోని ఓ ఇసుక రీచ్ వద్ద హడావుడి చేశారు. ఇలా వరుసగా చేస్తున్న ఆందోళనలతో అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా సీరియస్‌గా తీసుకుంది. పురందేశ్వరి విషయంలో రివర్స్ ఎటాక్ చేస్తూ కౌంటర్లతో ఎటాక్‌కు దిగారు వైసీపీ నేతలు.
బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి తీరుపై వైఎస్సార్ సీపీ నేతలు గట్టిగానే రియాక్ట్ అవుతున్నారు. పురంధేశ్వరి చంద్రబాబుకు బంధువు కావడంతో టీడీపీకి మద్దతుగా ఆమె పనిచేస్తున్నారని మండిపడుతున్నారు వైసీపీ నేతలు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం కోసం పనిచేయకుండా టీడీపీతో బీజేపీని కలిపే ప్రయత్నాల్లో ఉన్నారని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు. మద్యం, ఇసుక విషయాల్లో పురంధేశ్వరి ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని వైసీపీ నేతల వాదన.
ఇసుక రీచ్‌ల వద్దకు వెళ్లి బీజేపీ చీఫ్ చేసిన ఆరోపణలపై లెక్కలతో సహా ప్రభుత్వం తిప్పికొడుతుంది. గతంలో ఉచిత ఇసుక విధానం పేరు చెప్పి ప్రభుత్వ ఆదాయానికి వేల కోట్లు గండికొట్టారని వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు చేసే ప్రతి అవినీతిలో పురంధేశ్వరికి వాటా అందుతుందని కొడాలి నాని ఆరోపించారు. చంద్రబాబుతో కలిసి తన తండ్రి ఎన్టీఆర్‌ను పురంధేశ్వరి మోసం చేశారని, అలాంటి కూతురు ఎవరికీ ఉండకూడదంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు నాని. చంద్రబాబు బయటకు రాలేని పరిస్థితుల్లో పురంధేశ్వరి ద్వారా ప్రబుత్వంపై లేని పోని విమర్శలు చేస్తున్నారని నానితో పాటు పలువురు వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.
ఇక, ఎంపీ విజయ సాయిరెడ్డి కూడా తన సోషల్ మీడియా పోస్టుల ద్వారా పురంధేశ్వరిపై వరుస దాడి చేస్తున్నారు. ఓవైపు పురంధేశ్వరి ప్రభుత్వంపై విమర్శలు చేస్తుంటే, దానికి ఏమాత్రం తగ్గకుండా వైసీపీ నేతలు కౌంటర్ ఎటాక్ చేస్తున్నారు. దీంతో ఏపీలో రాజకీయంప్రస్తుతం వైసీపీ వర్సెస్ పురంధేశ్వరి అన్నట్లుగా మారిపోయింది. అయితే బీజేపీ నుంచి పురంధేశ్వరి మాత్రమే ప్రభుత్వంపై ఎక్కువగా విమర్శలు చేస్తుండటం, మిగిలిన నాయకులు పెద్దగా పట్టించుకోకపోవడం కూడా చర్చనీయాంశంగా మారింది.




# నయన్.. లక్కు మామూలుగా లేదు..

ఆమెకి సాలిడ్ మార్కెట్ ఉండటంతో నయనతో సినిమాలు చేయడానికి నిర్మాతలు కూడా ఆసక్తి చూపిస్తున్నారు. సౌత్ లో మరీ ముఖ్యంగా తమిళనాట ఫిమేల్ సెంట్రిక్ కథలతో లేడీ సూపర్ స్టార్ అనే ఇమేజ్ తో దూసుకుపోతున్న అందాల భామ నయనతార. ఈ అమ్మడు ఈ ఏడాది జవాన్ మూవీతో సూపర్ హిట్ అందుకుంది. ఈ సినిమా ద్వారా బాలీవుడ్ కి పరిచయం అయ్యింది. జవాన్ లో యాక్షన్ సీక్వెన్స్ లో నయనతార ఇరగదీసింది. ఇదిలా ఉంటే ఇప్పుడు మరో ఫిమేల్ సెంట్రిక్ సినిమాకి నయన సంతకం చేసింది. ప్రిన్స్ పిక్చర్స్ నిర్మించనున్న ఈ చిత్రానికి అరుణ్ రాజ్ కామరాజ్ దర్శకుడు. కనా, నెంజుకు నీది చిత్రాలని ఇప్పటి వరకు అరుణ్ రాజ్ తెరకెక్కించి సక్సెస్ అందుకున్నారు. తాజాగా లేబుల్ వెబ్ సిరీస్ ఒటీటీలోకి అడుగుపెట్టారు. ఈ వెబ్ సిరీస్ హాట్ స్టార్ లో మంచి ఆదరణ పొందుతోంది. ఇప్పటికే నయనతార లైన్ అప్ లో మూడు సినిమాల వరకు ఫిమేల్ సెంట్రిక్ కథలు ఉన్నాయి. ఆమెకి సాలిడ్ మార్కెట్ ఉండటంతో నయనతో సినిమాలు చేయడానికి నిర్మాతలు కూడా ఆసక్తి చూపిస్తున్నారు. నయనతార, అరుణ్ రాజ్ కాంబినేషన్ లో తెరకెక్కనున్న చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నట్లు తెలుస్తోంది. కంటెంట్ బేస్డ్ గా సాగే మరో ఇంటరెస్టింగ్ రోల్ లో ఈ సినిమాలో నయనతార కనిపించబోతోందని టాక్. జవాన్ సక్సెస్ తర్వాత నయనతారకి బాలీవుడ్ లో కూడా డిమాండ్ పెరిగింది. అక్కడి నుంచి ఆఫర్స్ వస్తున్నాయి. ఇప్పటికే ఒక బాలీవుడ్ ప్రాజెక్ట్ కి ఒకే చెప్పిందనే మాట వినిపిస్తోంది. నయనతార తల్లిగా ఓ వైపు తన కవల పిల్లలని పెంచే పని చూసుకుంటూనే మరో వైపు మంచి కథలని ఎంపిక చేసుకుంటూ సినిమాలు చేస్తోంది. సౌత్ లో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకుంటున్న హీరోయిన్ గా నయనతార ఉంది. స్టార్ హీరో సినిమా అయిన, ఫిమేల్ సెంట్రిక్ కథలకైన ఆమె 10 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటుంది. టాలీవుడ్ నుంచి దర్శక, నిర్మాతలు నయన డేట్స్ కోసం ట్రై చేస్తున్న రెమ్యునరేషన్ చూసి వెనక్కి తగ్గుతున్నారు. ప్రస్తుతం ఈ బ్యూటీ ఆర్ మాధవన్ తో కలిసి ఒక సినిమాలో నటిస్తోంది. అలాగే మనంగట్టి అనే ఫిమేల్ సెంట్రిక్, అన్నపూర్ణి అనే మరో సినిమా రిలీజ్ కి సిద్ధంగా ఉన్నాయి.

# సాగర కన్యగా ఇస్మార్ట్ బ్యూటీ..!



ఒంటికి అంటుకుపోయినట్టుగా వేసుకున్న అమ్మడి డ్రెస్.. పరువాలకు పనిచెబుతూ నభా చేస్తున్న ఈ గ్లామర్ షో ఆమెకు మంచి మైలేజ్ తెచ్చి పెట్టేలా చేస్తుంది. ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ చేసిన తక్కువ సినిమాలతోనే తెలుగులో మంచి ఫాలోయింగ్ ఏర్పరచుకుంది. కన్నడలో వరుస 3 సినిమాలు చేసి ఆ తర్వాత తెలుగు తెరకు పరిచయమైన అమ్మడు ఐదేళ్ల కెరీర్ లో 7 సినిమాలు చేసింది. వాటిలో ఇస్మార్ట్ శంకర్ తప్ప మరో సినిమా ఆమెకు క్రేజ్ తీసుకు రాలేదు. 2021 లో మ్యాస్ట్రో సినిమా చేసిన నభా నటేష్ ఆ తర్వాత ఒక్క ఛాన్స్ కూడా అందుకోలేదు. మధ్యలో ఒక యాక్సిడెంట్ వల్ల ఆడియన్స్ కు దూరంగా ఉన్న అమ్మడు ఫైనల్ గా మళ్లీ తన గ్లామర్ ట్రీట్ తో అలరిస్తుంది. - బి టౌన్ స్టార్ హీరోయిన్ గాలి ఇటు మళ్లిందేం...? సినిమాలు చేసినా చేయకపోయినా నభా నటేష్ సోషల్ మీడియాలో ఫోటో షూట్స్ మాత్రం అదరగొట్టేస్తుంది. అమ్మడు చేస్తున్న ఈ ఫోటో షూట్స్ చూసిన ఎవరైనా సరే ఆమె మాయలో పడక తప్పదు. సినిమా ఛాన్స్ లు రావట్లేదా లేక తనే కావాలని చేయట్లేదా అన్నది తెలియదు కానీ ఫోటో షూట్స్ తోనే సరి పెట్టుకుంటుంది నభా నటేష్. ఇక లేటెస్ట్ గా స్కిన్ టైట్ డ్రెస్ తో మరోసారి వావ్ అనిపించేలా చేసింది అమ్మడు. ఒంటికి అంటుకుపోయినట్టుగా వేసుకున్న అమ్మడి డ్రెస్.. పరువాలకు పనిచెబుతూ నభా చేస్తున్న ఈ గ్లామర్ షో ఆమెకు మంచి మైలేజ్ తెచ్చి పెట్టేలా చేస్తుంది. క్రీం కలర్ డ్రెస్ లో సాగర కన్యలా అలా నభా చూసే చూపులకు ఎలాంటి వారైనా సరే డిస్టర్బ్ అవ్వాల్సిందే అని చెప్పొచ్చు. సోషల్ మీడియాలో తన ఫోటో షూట్స్ వల్లే 5 మిలియన్స్ దగ్గర దాకా ఫాలోవర్స్ ని ఏర్పరచుకుంది అమ్మడు. ప్రస్తుతం నభా నటేష్ లేటెస్ట్ ఫోటో షూట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అమ్మడు చేస్తున్న ఈ ఫోటో షూట్స్ తోనే ఇంత హంగామా సృష్టిస్తుంటే నభా వరుస సినిమాలు చేస్తే మాత్రం స్టార్ రేంజ్ కి వెళ్లడం పక్కా అని చెప్పొచ్చు. ఇక అమ్మడి సినీ కెరీర్ అంత దూకుడుగా లేకపోయినా ఆమె చేస్తున్న ఫోటో షూట్స్ తోనే నభా గ్రాఫ్ పెరుగుతుంది. కచ్చితంగా కొద్దిగా వెయిట్ చేస్తే మాత్రం నభా నటేష్ కి మంచి అవకాశాలు వస్తాయని చెప్పొచ్చు. అప్పటిదాకా నభా నటేష్ ఫోటో షూట్స్ తోనే ఆమె ఫ్యాన్స్ అడ్జెస్ట్ అవ్వాల్సిందే మరి



# 'ధ్రువ నక్షత్రం'పై ఆసక్తిని పెంచుతున్న 'జైలర్' విలన్!

దర్శక నిర్మాతగా గౌతమ్ మీనన్ 'ధ్రువ నక్షత్రం' సినిమాను రూపొందించాడు. హీరోగా విక్రమ్ నటించిన ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. తమిళంతో పాటు తెలుగు .. మలయాళ .. కన్నడ భాషల్లో ఈ సినిమాను ఈ నెల 24వ తేదీన భారీ స్థాయిలో విడుదల చేయనున్నారు. విక్రమ్ ఫ్యాన్స్ అంతా ఈ సినిమా కోసమే వెయిట్ చేస్తున్నారు. ఈ సినిమాపై ఆసక్తిని పెంచే మరో అంశం ఉంది .. అదే విలనిజం. హీరోతో తలపడే విలన్ గా వినాయకన్ నటించాడు. 'జైలర్' సినిమాలో విలన్ గా వినాయకన్ మంచి మార్కులు కొట్టేశాడు. రజనీకాంత్ ను 'సారూ .. సారూ' అంటూనే ప్రేక్షకులను భయపెట్టేశాడు. ఆ సినిమా హైలైట్స్ లో ఆయన విలనిజం ఒకటిగా నిలిచింది. అలాంటి వినాయకన్ 'ధ్రువ నక్షత్రం'లో విలన్ గా నటిస్తుండటంతో, అందరూ కూడా ఈ సినిమా పట్ల మరింత కుతూహలంతో ఉన్నారు. హారిస్ జైరాజ్ సంగీతాన్ని అందించిన ఈ సినిమాలో, రీతూ వర్మ కథానాయికగా కనిపించనుంది. ఇతర ముఖ్యమైన పాత్రలను రాధిక .. సిమ్రన్ .. పార్తీబన్ .. గౌతమ్ మీనన్ .. అర్జున్ దాస్ పోషించారు

# హసన్ రాజా మాజీ క్రికెటర్ అంటే నమ్మలేకపోతున్నా: షమీ

పాకిస్థాన్ మాజీ క్రికెటర్ హసన్ రాజాకు భారత పేసర్ మహ్మద్ షమీ కౌంటర్ ఇచ్చాడు. మ్యాచ్ లో జట్లకు బంతులను ఎలా కేటాయిస్తారనే విషయం కూడా హసన్ కు తెలియదని ఎద్దేవా చేశాడు. ఈ చిన్న విషయం కూడా తెలియని వ్యక్తి పాక్ తరఫున అంతర్జాతీయ క్రికెట్ ఆడారంటే నమ్మలేకపోతున్నానని ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. ఇలాగే మాట్లాడితే హసన్ ను చూసి జనాలు నవ్వుకుంటారని చెప్పాడు.వరల్డ్ కప్ మ్యాచ్ లలో భారత జట్టుకు ఐసీసీ వేరే సెట్ బంతులను అందించిందని హసన్ రాజా ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. దీనిపై పాక్ జట్టు మాజీ కెప్టెన్ వసీం అక్రమ్ కూడా స్పందించాడు. హసన్ వ్యాఖ్యలను ఖండిస్తూ.. మ్యాచ్ లలో జట్లకు బంతులను కేటాయించే విధానం, బౌలర్లు వాటిని ఎంచుకునే తీరుపై వివరణ ఇచ్చాడు. తాజాగా మహ్మద్ షమీ కూడా హసన్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చాడు.ప్రపంచ కప్ లో భాగంగా తాను ఆడిన మొదటి మ్యాచ్ లో ఐదు వికెట్లు, రెండో మ్యాచ్ లో నాలుగు, ఆ తర్వాతి మ్యాచ్ లో ఐదు వికెట్లు తీసినట్లు షమీ వివరించాడు. దీనిని పాకిస్థాన్ కు చెందిన కొంతమంది ఆటగాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించాడు. బంతి రంగుపై, ఐసీసీ తీరుపై హసన్ చేసిన ఆరోపణలు అర్థరహితమని కొట్టి పారేశాడు. హసన్ రాజా తన ఆలోచనలను సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని షమీ సూచించాడు.






టాలీవుడ్ లక్కీ ఛామ్ గా వెలిగిపోతోంది శ్రీలీల. ఎనర్జిటిక్ డ్యాన్సులు, అద్భుత పెర్ఫామెన్సెస్.. దీనికి తోడు తెలుగమ్మాయి కావడంతో వరుసగా అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. టాలీవుడ్ లక్కీ ఛామ్ గా వెలిగిపోతోంది శ్రీలీల. ఎనర్జిటిక్ డ్యాన్సులు, అద్భుత పెర్ఫామెన్సెస్.. దీనికి తోడు తెలుగమ్మాయి కావడంతో వరుసగా అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. తక్కువ కాలంలో ఎక్కువ ఫేం సంపాదించిన భామల్లో శ్రీలీల పేరు చేరింది. శ్రీలీలకు సోషల్ మీడియాల్లోను భారీ ఫాలోయింగ్ ఉంది. ఇన్ స్టా వేదికగా నిరంతరం వేడెక్కించే ఫోటోషూట్లను షేర్ చేస్తున్న ఈ బ్యూటీ ఇప్పుడు మరో హాట్ ఫోటోషూట్ ని షేర్ చేసింది. ఒక సింపుల్ ఫ్రాకులో ఎంతో అందంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది ! కెరీర్ పరంగా చూస్తే.. శ్రీలీల బ్యాక్ టు బ్యాక్ చిత్రాల్లో నటిస్తున్న సంగతి తెలిసిందే. బ్లాక్ బస్టర్ భగవంత్ కేసరిలో బాలయ్య బాబుతో పాటు కీలక పాత్రలో నటించింది ఈ బ్యూటీ. గుంటూరు కారంలో మహేష్ సరసనా శ్రీలీల నటిస్తోంది. ఆదికేశవ, ఎక్స్ట్రార్డినరీ మ్యాన్, ఉస్తాద్ భగత్ సింగ్ తదితర చిత్రాల్లోను శ్రీలీల నటించింది. అయితే, శ్రీలీల ఇటీవల భగవంత్ కేసరి దర్శకత్వం వహించిన తెలుగు-భాష యాక్షన్ డ్రామా చిత్రం భగవంత్ కేసరిలో కనిపించింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్పై సాహు గారపాటి, హరీష్ పెద్ది సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇందులో నందమూరి బాలకృష్ణ టైటిల్

# ఫ్రాకులో శ్రీలీల సంథింగ్

రోల్లో శ్రీలీల, అర్జున్ రాంపాల్ (అతని తెలుగు అరంగేట్రంలో) మరియు కాజల్ అగర్వాల్ నటించారు. సౌండ్ట్రాక్ మరియు బ్యాక్గ్రౌండ్ స్కోర్ను థమన్ ఎస్ స్వరపరిచారు. ఈ చిత్రం 2023లో అత్యధిక వసూళ్లు సాధించిన తెలుగు చిత్రాలలో ఒకటిగా నిలిచింది తదుపరి వైష్ణవ్ తేజ్ సరసన నటించిన యాక్షన్ డ్రామా ఆది కేశవ విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రానికి శ్రీకాంత్ ఎన్ రెడ్డి దర్శకత్వం వహించారు. ఈ సినిమా నవంబర్ 24న థియేటర్లలోకి రానుందని సమాచారం. ఇది కాకుండా, ఆమె నితిన్తో కలిసి వక్కంతం వంశీ చిత్రం ఎక్స్ట్రా ఆర్డినరీమ్యాన్%--%లో నటిస్తోంది. ఈ చిత్రం డిసెంబర్ 8న విడుదల కానుంది. పవన్ ఉస్తాద్ భగత్ సింగ్ లోను శ్రీలీల నటించనుంది. ఈ యాక్షన్ డ్రామా చిత్రానికి హరీష్ శంకర్ దర్శకత్వం వహించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ నిర్మించే ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ టైటిల్ క్యారెక్టర్గా నటించనున్నారు

# అందం అంటే ఇదే



తెలుగు తెరకి కొంతకాలం క్రితం పరిచయమైన కథానాయికలలో మెహ్రీన్ ఒకరు. టాలీవుడ్ లో నిలదొక్కుకున్న పంజాబీ బ్యూటీలు చాలా తక్కువమందే అని చెప్పాలి. కానీ మెహ్రీన్ మాత్రం కెరియర్ ఆరంభంలోనే వరుస విజయాలను అందుకుంటూ దూసుకెళ్లింది. అదృష్టం కలిసి రావడంతో, వరుస అవకాశాలు వెతుక్కుంటూ వచ్చాయి.మెహ్రీన్ తన తొలి సినిమాతోనే గ్లామర్ పరంగా మంచి మార్కులు కొట్టేసింది. ఆ సినిమాతో ఆమె అభిమానులుగా మారిపోయినవాళ్లు ఎక్కువ. ఆకర్షణీయమైన కనుముక్కు తీరు .. చక్కని మేనిఛాయ కుర్రాళ్లను కట్టిపడేసింది. ఆమె పోషించిన గ్లామరస్ పాత్రల ప్రభావం యూత్ పై ఎక్కువగా కనిపించింది. అలాంటి మెహ్రీన్ కొన్ని కారణాల వలన కాస్త వెనకబడింది. అయితే తిరిగి తెలుగులో బిజీ కావడానికి ట్రై చేస్తూనే, మిగతా భాషల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. తాజాగా ఆమె ఫోటో షూట్ కి సంబంధించిన పిక్స్ వచ్చాయి. లైట్ గ్రీన్ కలర్ డ్రెస్ లో ఆమె మరింత అందంగా మెరుస్తోంది. మెహ్రీన్ ఫిట్ నెస్ ... గ్లామర్ చూస్తుంటే, మరికొంత కాలం పాటు ఆమె కెరియర్ కి ఢోకా లేదనే అనిపిస్తోంది